# పార్కు గేటు

**-ఆకొండి సత్యనారాయణమూర్తి**

ప్రతి సాయంత్రం పార్కు గేటు ఆహ్వానిస్తుంది రిటైర యిన ముసలివాళ్ళని, లేడీ బర్డ్ సైకిళ్ళపై వచ్చే ప్రేమి కుల్ని.

ప్రేమికులు గంటల తరబడి ప్రేమగా మాట్లాడు తుంటే, రిటైరయినవాళ్ళు పెన్షన్ల గురించి, పెరిగిన డిఎల గురించీ మాట్లాడుకుంటారు.

నిజాయితీపరులూ, అవినీతిపరులూ కలిసే ఉం టారు. తమ సర్వీసులో పైసా లంచం ముట్టనివాళ్ళనీ, లంచమిస్తే గాని పనిచెయ్యని వాళ్ళనీ తనమీదే కూర్చో బెట్టుకుంటుంది సిమెంటు బెంచి. వీళ్ళకి పూల సౌంద ర్యం, పచ్చని మొక్కల సౌందర్యం గురించి అక్కరలేదు. చుట్టుప్రక్కల హుషారుగా ఆడుకుంటున్న పిల్లల కేరిం తలు విని ఆనందించరు. తమ సమస్యలేవో తమవే.

'మేష్టారూ మొన్న డిసెంటరీతో చాలా బాధపడ్డాను' అని ఒకరంటే, 'పుణ్యక్షేత్రాలకి మమ్మల్ని తీసికెళ్ళకుండా పెళ్ళాంతో వెళ్ళిపోయాడండి మా అబ్బాయి' అని వాపోయేవారు కొందరు.

'మా కోడలు టైంకి అన్నమే పెట్టదండి. పసివాళ్ళూ, ముసలివాళ్ళూ ఒకటే కదండీ. ఆకలేసి ఎన్నోసార్లు ఇబ్బందిపడ్డాను' అని జేబు రుమాలుతో కళ్ళు వత్తుకునే వాళ్ళూ. ఇలాగే ఆర్థిక సమస్యల వ్యథలు విడమర్చే వాళ్ళే.

వీళ్ళతోబాటే చేతిలో బెత్తంతో తిరుగుతూ 'మేష్టారూ గవర్నమెంటేనా మారాలి' అని ఆగి, తల పంకించి 'లేకపోతే మీరేనా మారండి' అంటూ తిరుగుతుంటాడు పార్కు మధ్యలో ఓ మతిభ్రష్టుడు. ఫ్లాష్‌బేక్‌లో ఉద్యోగం దొరకని మేధావి.

వీళ్ళందరికీ అతీతంగా రోజూ పార్కు గేటు దగ్గర బుడగలు అమ్ముతుంటుంది అబీదా. చిన్న గ్యాస్ సిలిం డరూ, ఊది దారం కట్టిన బుడగలూ, ఊదనివీ. మరమ రాలు అమ్మేవాళ్ళ మధ్యలో చిన్నబిడ్డతో. మూడేళ్ళ వయసు. రాగి రంగులో జుట్టు మెరుస్తోంది ఎర్రగా. నోట్లో జీడి ఒకటి కుక్కుకుని వాడు కూడా ఊత్తున్నాడు బుడగలు. చింకి చొక్కా తోటి, చింపిరి జుట్టుతోటి.

నిజానికి బుడగలు వేదాంతానికి ప్రతిరూపాలుగా ఉంటాయి. సృష్టి, స్థితి, వినాశనం- ఇటువంటి నిజాల్ని తెలియబరుస్తూ, నిత్యసత్యాలని విశదీకరిస్తూ. ఇవన్నీ బుడగలమ్మే వాళ్ళు పట్టించుకుంటారా?

అమాయకుల చెంతనే ఆకతాయిలూ ఉంటున్నారు ఆ పరిసరాల్లో- కార్లో పార్కుకి వచ్చిన ఇద్దరు మోతుబరుల పిల్లలు హుషారుగా, జారుడుబల్ల పైన. పావురాళ్ళ చెంత జేరి పాప్‌కార్న్ విసిరారు. కుందేళ్ళ ముందు జేరి కేరెట్లు పంచారు వాటికి. కార్లో పార్కుకి వచ్చిన ఆఫీసరు గారి ఇద్దరు పిల్లలూ పార్కులోంచి వచ్చేస్తూ గేటు దగ్గర ఆగారు. అందులో ఓ అబ్బాయికి కొత్తగా ఆడుకోవాలనిపించింది. బుడగల కొట్టు దగ్గర పెద్దవాళ్ళు ఎవరూ లేకుండా చూసి కిందపడ్డ అగ్గిపుల్ల తీశాడు.

బుడగల దగ్గర ఆడుకుంటున్న కుర్రాడి చేతికిచ్చి ఒక్కొక్క బుడగా గుచ్చేలా చేశాడు.

గుచ్చుడం తడవు ఠప్ ఠప్ ఠప్ ఇలా ఊది వున్న బుడగలన్నిటినీ పేల్చించేశాడు, ఆ కుర్రాడి తల్లి అబీదా టీ తాగడానికి వెళ్ళివచ్చేలోగా.

"అయ్యో! అయ్యో!" అరుస్తూ వచ్చిందామె. ఆ క్షణంలో ఆమె తల్లికాదు. క్రూరత్వ పర్వతమే. ఒకటా.. రెండా.. ఊదిన బుడగలన్నీ పేలిపోయాయి. దుః ఖమూ, కోపమూ పెల్లుబికి తన బిడ్డనే దారుణంగా హింసించింది పసివాడని చూడకుండా.

''అమ్మా కొట్టొద్దమ్మా'' అంటూ చేతులు అడ్డుపెట్టుకుంటూ గట్టిగా ఏడుస్తున్నాడు.

జీవనోపాధి. ఉన్న ఒక్క ఆధరువూ ఆ రోజుకు లేకుండా చేశాడన్న విషయం పసివాడికెట్లా తెలు స్తుంది? తల్లితో ఎన్నో దెబ్బలు తిని సొమ్మసిల్లి పడు కున్నాడు. దూరంగా వినోదంగా నవ్వుకుంటూ పోతు న్నారు ఆఫీసరుగారి పిల్లలిద్దరూ.

"ఏమ్మా, నీకేమీ బుద్ధిలేదా? పసివాడినలా బాదేశావు. బుడగలకన్నా నీ కన్నకొడుకు ఎక్కువ కాదా? ఈ పదీ తీసుకుని మళ్ళీ బుడగలు కొనుక్కో" డబ్బులివ్వ బోయాడు ఓ దయామయుడు.

అప్పటికే అబీదా కంట్లో కన్నీళ్ళు ఉబికి వస్తు న్నాయి.

"మేం ముష్టోళ్ళం కాదండీ" సహాయాన్ని సున్నితంగా తిరస్కరించిందామె. ■